విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181,
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | బుధవారం 19 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## నిరుద్యోగ సమస్యకు పరిష్కారమేదీ?

- దేశంలో తీవ్రంగా పెరిగిన నిరుద్యోగ సమస్య
- పని దొరకక పూర్తిగా వృధా అవుతోన్న యువత శక్తి
- సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదు
- చాలా మందికి వేతనంతో కూడిన పని దొరకడం లేదు
- ఒకదాని తర్వాత మరొకటి అర్హత పరీక్షలకు సిద్ధమవుతూ, రాస్తూ వృధాగా సంవత్సరాలు గడుపుతున్నారు




మన వార్త  మన దేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రతి సర్వేలో మంచి జీతంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు లేకపోవడమే తమ సమస్య అని దేశ ప్రజలు చెబుతున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పని చేసే వయస్సులో ఉన్నారు. 15–65 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. పని చేసే వయస్సు గల వ్యక్తుల ఈ నిష్పత్తి ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ. అయినప్పటికీ, పని చేసే వయస్సులో ఎక్కువ మంది వ్యక్తులు ఎటువంటి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృధా అవుతోంది. వీరిని నిరుద్యోగులుగా పరిగణిస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారీగా ఉన్నంత కాలం నిరుద్యోగానికి పరిష్కారం లేదు. సమస్యకు పరిష్కారం లేకపోవడంతో, రాజకీయ పార్టీలు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాల కోసం ప్రజల మధ్య పోటీని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత తమలో తాము పోట్లాడుకునేలా చేస్తున్నారు. సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదు.

## నేను ఎవరికి భయపడను



మెదక్ **మన వార్త** : బీఆర్ఎస్ నేతల మాటలు విని ఫోన్ ట్యాపింగ్‌లో పట్టుబడ్డ కొందరు పోలీసులు జైల్లో ఉన్నారని తప్పుడు పనులు చేసిన పోలీసులను కూడా అక్కడికే పంపుతామని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు. మెదక్‌లో ఇటీవల జరిగిన అల్లర్లలో అరెస్టై మెదక్ సబ్ జైల్లో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను రఘునందన్ రావు పరామర్శించారు. రెండు రోజుల క్రితం జరిగిన మెదక్ ఘటనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని తెలంగాణ డీజీపీ రవికుమార్ గుప్తాను డిమాండ్ చేశారు. ఐజీ రంగనాథ్ అత్యుత్సాహం చూపుతున్నారని వార్నింగ్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఏ గతి పట్టిందో మెదక్ పోలీసులకు అదే గతి పడుతుందని.. తాను ఎవరికి బయపడనని హెచ్చరించారు. హిందువులకు ఓ నీతి .. ముస్లింలకు ఓ నీతిలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహిళ ఏఎస్ఐను బూతులు తిట్టిన వారిపై కూడా ఏం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రెండు రోజులు తాను సంయమనం పాటించానని చెప్పారు. అరిఫ్ గాయపడి ఏ హాస్పిటల్లో ఉన్నారని ప్రశ్నించారు. అరిఫ్‌ను వెంటనే అరెస్టు చేయాలని.. చట్టాన్ని సమర్థంగా పనిచేయించాలని కోరారు.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుంది



**మన వార్త** ఏపీలో కూటమి విజయాన్ని ఉదాహరణగా తీసుకుని తెలంగాణలో కూడా టీడీపీ అధికారంలోకి వస్తుందని నారా భువనేశ్వరి ధీమాను వ్యక్తం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషిచేస్తామన్నారు రానున్న రోజుల్లో ఏపీలో వచ్చిన మెజార్టీలాగానే తెలంగాణలోనూ తెలుగుదేశం అధికారంలోకి రాబోతుందని కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ట్విట్టర్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వంలోని సీఎం చంద్రబాబు పాలనతో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని ప్రస్తావించారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని చెప్పారు. జూన్ 18న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు హాజరయ్యారు నారా భువనేశ్వరి. ఆమెను పలువురు తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. గత రెండు నెలలుగా పాదయాత్ర చేపట్టిన టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులను అభినందించారు. టీడీపీ గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు మొత్తం 17 మంది నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని చూస్తామని ధీమాను వ్యక్తం చేశారు.

## కేసీఆర్ అరెస్ట్‌కు బీజేపీ ప్లాన్

- బండి సంజయ్ తెలివి తక్కువతనంతో మాట్లాడుతున్నారు
- కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు
- ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి
- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



హైదరాబాద్ : గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లాలన్న స్వార్థ రాజకీయంతో విచారణ కమిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు అంశాల్లో ఎక్కడా చిన్న తప్పు లేదని, ఒక్క రూపాయి కూడా నష్టం జరగలేదని అర్థమైందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్‌తో మీడియా సమావేశం పెట్టించి గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలు చెప్పించారని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలివి తక్కువతనం, మూర్కత్వంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీకు తొందరగా ఉన్నట్లుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వేరు కాదని... సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి పని చేస్తున్నారని ఐదేళ్లుగా చెబుతున్నామని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు, ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి. కమిషన్‌కు ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు ఉండరాదు. దురదృష్టవశాత్తూ కమిషన్ తన ఉద్దేశాన్ని ముందే బయట పెట్టింది. వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణకు అంగీకరించి ఉండాల్సింది కాదు. కేసీఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు లీకులు ఇచ్చింది. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో రూ. 6000 కోట్ల నష్టం కాదు. అంతకు మించి లాభం జరిగింది. లీకులను సమర్థించేలా కొందరితో ఈ రోజు మాట్లాడించారు. 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్‌ఘడ్‌కు రూ.7000 కోట్లు చెల్లిస్తే రూ.6000 కోట్ల దుర్వినియోగం ఎలా అవుతుంది?. ఛత్తీస్‌ఘడ్‌కు సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో ఎక్కువ ధరకు కొన్నారు. నష్టం జరిగిందని ఇప్పుడు అంటున్నారు. మరి ఛత్తీస్‌గడ్ ఒప్పందం లేకపోతే 17 వేల మిలియన్ యూనిట్లకు 17 వేల కోట్లు కట్టాల్సి వచ్చేదని జగదీష్ రెడ్డి తెలిపారు.


## హైదరాబాద్‌లో పెరుగుతున్న డెంగ్యూ



హైదరాబాద్ **మన వార్త** : గ్రేటర్ హైదరాబాద్‌లో దోమలు విజృంభిస్తున్నాయి. వాతావరణంలో మార్పులతో ఆస్పత్రులో ఇన్‌పేషెంట్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. జ్వరాలతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గత నెలరోజుల్లోనే నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి, సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి వైరల్ ఫీవర్స్ బాధితులు క్యూ కట్టారు. హైదరాబాద్ నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో ఇప్పటివరకూ 29 డెంగీ కేసులు వస్తే సిటీలో మొత్తం వందకుపైగా కేసులు నమోదయ్యాయని వైద్యాధికారులు తెలిపారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలలో వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు డెంగీ ఎఫెక్ట్ ఉంటుంది. కానీ ఈ సారి మే నుంచే డెంగీ కేసులు నమోదవుతున్నాయని వెల్లడించారు. బస్తీ దవాఖానాల్లో డెంగీ ర్యాపిడ్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచామని అధికారులు తెలిపారు. మరోవైపు రానున్న వర్షాకాలంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని..లేదంటే, డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదముందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. డెంగీ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందన్నారు. డెంగీ వచ్చాక జాగ్రత్తలు తీసుకోవడం కంటే రాకముందే పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రెచ్చిపోతున్న భవారియా గ్యాంగ్



- గంటల వ్యవధిలోనే పెద్దఎత్తున చైన్‌స్నాచింగ్‌లు
- మహిళలే టార్గెట్‌గా రెచ్చిపోతున్నారు
- ప్రత్యేక బృందాలతో వేట ప్రారంభించిన పోలీసులు

హైదరాబాద్ : నగరంలో భవారియా గ్యాంగ్ హల్‌చల్ చేస్తోంది. గంటల వ్యవధిలోనే పెద్దఎత్తున చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడింది. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాల్లో మహిళలే టార్గెట్‌గా రెచ్చిపోతున్నారు. జవహర్‌నగర్, శామీర్‌పేట్, మెహిదీపట్నంలో వరస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతూ మహిళలను హడలెత్తిస్తున్నారు. యూపీకి చెందిన భవారియా, ధార్ గ్యాంగ్‌లు నగర శివారు ప్రాంతాల్లో మకాం వేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ప్రత్యేక బృందాలతో వేట ప్రారంభించారు.వరస దోపిడీలతో భవారియా గ్యాంగ్ మరోసారి హైదరాబాద్ నగరంపై విరుచుకుపడింది. దొంగిలించిన ద్విచక్రవాహనంపై ముఠా సభ్యులు చోరీలకు పాల్పడుతున్నారు. శనివారం ఒక్క రోజే జవహర్‌నగర్, చీర్యాల, శామీర్‌పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో వరసగా నాలుగు చోరీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం గజ్వేల్ వెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించారు. గంటల వ్యవధిలోనే చీర్యాలకు వెళ్లి అక్కడ ఒక మహిళ మెడలోనుంచి బంగారు గొలుసు కొట్టేశారు. తర్వాత ఎటు వెళ్లారో పోలీసులకు అంతు చిక్కలేదు. చోరీ చేసిన ద్విచక్రవాహనంపై తిరుగుతుండడంతో సిద్దిపేట, రాచకొండ, సైబరాబాద్ సహా వివిధ కమిషనరేట్ల పరిధిలో బైకు అదృశ్యం కేసులపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఇటీవల సోలాపూర్‌లో వరస దాడులకు పాల్పడిన ఈ ముఠాలో కొంత మంది నగరానికి వచ్చినట్లు అనుమానిస్తున్నారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన కలెక్టర్..



**వేములవాడ, జూన్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి రాగా, కలెక్టర్ కలిసి పూల మొక్క అందజేశారు మరియు నూతన కలెక్టర్ ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ (తుమ్ మధు) మర్యాదపూర్వ కలవడం జరిగింది.

## ప్రారంభమైనప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ..




**వేములవాడ, జూన్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తు దారులతో కిక్కిరిసిపోయింది. లోక్ సభ ఎన్నికల కారణంగా దరఖాస్తుల స్వీకరణ నిలిచిపోయింది. మంగళవారం ప్రజా పాలన వెబ్సైట్ ప్రారంభం కావడంతో. దరఖాస్తుల స్వీకరణ సంబంధిత అధికారులు ప్రారంభించారు. దీంతో ప్రజా పాలన దరఖాస్తుదారులు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు క్యూ కట్టారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జూన్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి జన్మదినం సందర్భంగా మంగళవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఆర్యవైశ్య సంఘం, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ ఆద్వర్యంలో శ్రీ సీతారామ ఉ మామహేశ్వర ఆలయంలో,వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే అంగడిపేట హనుమాన్ దేవాలయం లో ఆంజనేయ స్వామి వారికి అర్చన,విశేష పూజలు నిర్వహించి భక్తులకు పులిహోర పంపిణీ చేశారు అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి జన్మదినం సందర్భంగా వారి అభిమానుల ఆధ్వర్యంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని ప్రజా నాయకుడు నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ అందరి మన్ననలు పొందుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకోవడం జరిగిందని, జన్మదిన వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రహీమ్, అర్చన శివకుమార్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్,యువజన అధ్యక్షుడు కొమరవెల్లి శ్రవణ్, వాసవి క్లబ్ అద్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,నాయకులు అయిత సత్యనారాయణ, ఉత్తునూరి సంపత్, దొంతుల సత్యనారాయణ, నోముల మహేందర్, కొమరవెల్లి ప్రవీణ్, బాలేష్, బ్రహ్మనపల్లి బిక్షపతి, నాగేందర్,ఉమేష్,కైలాస ప్రశాంత్, నగేంద్రం,ఆరీఫ్, అజయ్ ,నరేందర్ రెడ్డి, గందే సంతోష్, వినయ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# దర్గా అభివృద్ధికి కృషి చేస్తా..



**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**
**జమ్మికుంట, జూన్ 18( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా మంగళవారం దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఉర్సు సందర్భంగా బిజిగిరి షరీఫ్ నుంచి గంధ లేపనం, సాదర్ తీసుకువచ్చి హజ్రత్ సయ్యద్ ఇంకే షావలి బాబా సమాధికి సమర్పించడం ద్వారా బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఏవైతే హామీలు ప్రజలకు ఇచ్చానో వాటి సాధనకు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి నిరంతరం పాటు పడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చెర్మైన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చెర్మైన్ పొనగంటి సంపత్, దర్గా కమిటీ అధ్యక్షుడు మమ్మద్ ఇక్బాల్, కరీం, తాప్సిక్ హుస్సేన్, నహిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిపై నోరు పారేసుకోవడం ప్రతాప్ రెడ్డి మానుకోవాలి



**– మనోహర్ యాదవ్**
**గజ్వేల్ జూన్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
దేశంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపిపై, ప్రధాని నరేంద్ర మోడీపై స్థానిక బిఆర్ఎస్ నేత, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి నోరుపారేసుకోవడం తగదనిబిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నరు . మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ప్రజలు చిత్తుగా ఓడించినప్పటికి ఆ పార్టీ నాయకులకు అహంకారం తగ్గలేదని అన్నారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన ఆ పార్టీ నాయకులకు గజ్వేల్ పెండింగ్ పనులపై దృష్టి పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చుండేది కాదని స్పష్టం చేశారు. రింగ్ రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఘోరంగా తయారైన గల్లి రోడ్లు, అనర్హులకు డబుల్ బెడ్ ఇండ్ల పంపిణీ, అందుబాటులో లేని బస్టాండ్ తదితర వాటిని పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. గజ్వేల్ అభివృద్ధిని అందలం ఎక్కించడంలో విఫలమైన వారు అధికారం పోయాక మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్ , ఆ పార్టీ నేతలను ఎప్పుడో పక్కకు పెట్టినట్లు వివరించారు.

# అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదు



**శంకరపట్నం,జూన్ 18(మన వార్తా ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ప్రజా పాలన దరఖాస్తులో అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదని బిజెపి నాయకులు మంగళవారం ఎంపీడీవో నల్ల శ్రీవాణికి వినతిపత్రం ఇచ్చారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్లో అర్హులైన లబ్ధిదారుల వివరాలు నమోదు చేయుటకు మరోసారి అవకాశం ఇవ్వాల్సిందిగా వారు కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలుకై లబ్ధిదారుల నుండి ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తులను హడావిడిగా ఆన్లైన్లో ప్రైవేటు వ్యక్తుల ద్వారా డాటా ఎంట్రీ చేయించడంతో జరిగిన పొరపాట్ల వల్ల చాలామంది అర్హులైన లబ్ధిదారులు గృహజ్యోతి,మహాలక్ష్మి, పథకాలలో లబ్ధి పొందలేకపోతున్నారని,ఆన్లైన్లో డేటా ఎంట్రీ చేసే క్రమంలో కొంతమంది దరఖాస్తులు అసలే నమోదు చేయకపోవడం, అలాగే నమోదు చేసిన వివారాలలో గృహ జ్యోతి మహాలక్ష్మి మరియు మరికొన్ని పథకాలలో ఆసక్తి లేదని నమోదు చేయడంతో ప్రస్తుతం వారు అట్టి స్కీములలో లబ్ధి పొందలేకపోతున్నారు. తద్వార చాలా మంది లబ్ధిదారులు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. కావున ఆన్లైన్లో మరొక మారు అర్హులైన లబ్ధిదారుల వివరములు నమోదు చేయుటకు అవకాశం కల్పించాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాసమల్ల శ్రీనివాస్ పోతునూరి రాజు లు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించే ప్రయత్నం చేస్తుంది



**గజ్వేల్ జూన్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎఫ్.డీ. సి .చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశం.నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించే ప్రయత్నం చేస్తుంది ఇన్కమ్ టాక్స్ కడ్తే రుణమాఫీ చేస్తా అని చెప్పడం హాస్యాస్పదం. కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూన్నారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం కుక్కలు చింపిన ఇస్తరాకుల తయారైంది.కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్త లేదు.కాంగ్రెస్ ,బిజెపి ఇద్దరు ఒకటే. నీట్ పరీక్ష మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం.ఆరునెలల్లో గత ప్రభుత్వం మీద ఆరోపణలతో కాలం గడుపుతున్నారు.గొర్రెల స్కం జరిగిందని ఆరోపణలు అవాస్తవం .కాంగ్రెస్ ప్రభుత్వం 12 రూపాయలకు యూనిట్ కరెంటును కొంటుంది. గత కేసిఆర్ బి అర్ ఎస్ పార్టీ 3 రూపాయలకు కొన్నది.ఉత్తర్ ప్రదేశ్ లో నీట్ పరీక్ష పేపర్ లీకేజి పై కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ పై విమర్శించడం లేదు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ వెంటనే జాబ్ క్యాలెండర్ వేయాలని డిమాండ్ చేశారు.ఆంధ్ర లో టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే 4000 పెంచన్ మరియు వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తుంది. తెలంగాణలో ఆరు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా హామీలను ఆరు గ్యారెంటీలను ఇప్పటివరకు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం టాక్స్ లు పెంచే ప్రయత్నం చేస్తుంది దానిని మేము వ్యతిరేకిస్తున్నం అన్నరు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంగా మల్లేశం, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మేరా గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్ అల్వాల బాలేష్, అత్తిలి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాజా విరాసత్ అలీ, గంగిశెట్టి రవీందర్, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, నర్సింగరావు, యాదగిరి, అజిత్, కో ఆప్షన్ ఉమర్, అహ్మద్, మద్ది నరేందర్, తదితరులున్నారు

# సమ్మె బాట పట్టిన పంచాయితీ కార్మికులు



**గంభీరావుపేట్ ,జూన్ 18(మన వార్త ప్రతినిధి మిట్టపల్లి రాజు)**
గంభీరావుపేటమేజర్ గ్రామపంచాయతీ సమ్మె బాట పట్టిన పంచాయితీ కార్మికులు. ఈవోకార్యదర్శివినతి పత్రంఇవ్వడం జరిగింది.గతంలో ఇచ్చినఇచ్చినటువంటిమాటనిలబెట్టుకోవడం వలనఒక వారం టైంఇచ్చినారుడిపిఓగారి ఆదేశాలమేరకుఒక వారంటైంఇచ్చినందున వీధుల్లో చేరడం జరిగింది కావునవారి యొక్కమాటకి కట్టుబడిమేము వీధుల్లోచేరినప్పటి నుండిఇంతవరకుకూడాఆరు నెలలువేతనాలు చేయకపోవడంతో గంభీరావుపేట గ్రామపంచాయతీ కార్యదర్శివినతి పత్రాన్ని అందజేయడంజరిగింది ఇందులో భాగంగాఆరు నెలల జీతంఏ రోజైతేవేస్తారు ఆరోజువీధుల్లోకిచేరడంజరుగుతుంది గ్రామపంచాయతీసపాయికార్మికులు అన్నరు .

# 107 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో మృతి



**గజ్వేల్ జూన్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇటీవల వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 107వ సంవత్సరంలోకి అడుగిడిన మైస నర్సమ్మ ( 107)మంగళవారం ఉదయం సుమారు మూడు గంటల 30 నిమిషాలకు పరమపదించారు. వివరాల్లోకి వెళితే గజ్వేల్ పట్టణానికి చెందిన మైస నర్సమ్మ భర్త దావఖాన రాజయ్య వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తన కుమారులు బంధుమిత్రులతో కలిసి వంద రోజుల వేడుకను తన కుమారులు పిల్లాపాపలతో కలిసి గజ్వేల్ పట్టణం ఎస్సీ కాలనీ తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో 107వ సంవత్సరంలో కూడా ఆరోగ్యంగా జీవిస్తూ కాగా మంగళారం ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. మృతురాలి పెద్ద కుమారుడు మృతి చెందగా, చంద్రయ్య, రాములు, స్వామి, కోడళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు ఉన్నారు.కాగా శతాధిక వృద్ధురాలు మృతి చెందగా పలువురు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## లిగోరక్షకులపై కేసులు పెట్టడం దారుణం



**గజ్వేల్ జూన్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు దారం గురువా రెడ్డి మాట్లాడుతూమెదక్ పట్టణంలో గోవులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న గో రక్షకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సింది పోయి గోరక్షకులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయం అని హిందువుల మీద వివక్ష చూపడం భావ్యం కాదని, పక్షపాత ధోరణి వీడనాడి శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉందని అన్నారు మెదక్ బిజెపి నాయకులపై దాడుల సంఘటనపై ప్రత్యక్షంగా సాక్షులు పోలీసులే కారణమని అక్కడ ఉన్న డిఎస్పి అక్కడ ఉన్న గోరక్షణ కోసం ఒక వర్గానికి చెందిన వారు కత్తుల తోటి బ్లేడు తోటి దాడులు చేయడం అనవసరంగా దాడులు చేయడం అలాగే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ పట్ల పక్షపాత ధోరణి వ్యవహరిస్తూ మైనార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ అన్యాయం చేసిన వాళ్లను కాపాడుతూ పోలీసులపై ప్రెజర్ తీసుకొొచ్చి తప్పుడు కేసులు పెట్టించడం మెదక్ పట్టణంలో దాదాపు హిందువులపై గోరక్షకులు 12 మందిని రిమాండ్ పంపించడం ఈ గొడవకు సంబంధించి దాదాపు 100 మందిని మైనార్టీ కి సంబంధించిన వారు ఎవరైతే కత్తులతో దాడి చేసి గొరక్షకులను చంపే ప్రయత్నం చేశారు వారిపై 301 ఒక్క సెక్షన్ మాత్రమే పెట్టారు. ముందు దాడి చేసింది ఆ వర్గం వాళ్ళు అయితే ముందు హిందువుల పైనే కేసులు బనాయించి అరెస్టు చేయడం అన్యాయం . ఈ మధ్య ఎలక్షన్లో చూసాము ముస్లిం మైనార్టీలు వన్ సైడ్ కాంగ్రెస్ ఓట్లు వేసినందుకు గిఫ్టుగా హిందువులను వేధించడానికి హిందువుల పైన అక్రమంగా కేసులు పెట్టించడం. ఏదైతే జరిగిన సంఘటనలో పోలీసు సాక్ష్యంగా హిందువుల పైన తప్పుడు కేసులు పెట్టడం అమానుష్యం దాడులపై ఈరోజు జైలుకు పంపించిన వారిని బెయిల్ పై తీసుకురావాలి పోలీసులు ఈ అన్యాయాన్ని పక్కనపెట్టి మెదక్ లో ప్రశాంతంగా ఉండాలంటే శాంతియుతంగా ఉండాలంటే న్యాయంగా ఉండాలంటే తప్పుడు కేసులు పెట్టవద్దని వారు అన్నారు తర్వాత ఎవరైతే హిందువులపై దాడి చేశారో వారిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు ఇంత ముందుకు ఇలాంటి సిద్దిపేటలో చూసాము గజ్వేల్ లో చూసాము సంగారెడ్డిలో చూశాం ప్రతిసారి కూడా జ్యుడిషియల్ రెండు వారాలకు మూడు వారాలకు న్యాయం జరిగింది అటువంటి గొడవలు మళ్లీ రిపీట్ కావడం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను బజరంగ్ దళ్ , గోరక్షకులను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ లో జరిగిన సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడిక్యాల రాములు,మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ,సమయపాలన పాటించని ఉద్యోగులు అధికారులపై కఠిన చర్యలు



**-సిఎండి శ్రీ ఎన్ బలరామ్ స్పష్టికర్ణ**

**మంచిర్యాల్ ,జూన్ 18 ( మన వార్త ప్రతినిధి)**

సింగరేణిలో ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సమస్త చైర్మన్ మరియు ఎండి శ్రీ బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాలలో ఉద్యోగులు అధికారులు సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మాస్టర్ పడుతున్నట్లు మరి కొందరు మాస్టారు పడి బయటికి వెళ్తున్నారు నిఘ వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అయిన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజు తనకి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిఉద్యోగులు , అధికారులంతా కూడా ఇకపై రోజు తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని సింగరేణి సమస్త వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగంలోకి అడుగులు పెడుతుందని కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇందులో ఉద్యోగులు అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహించడం అత్యవసమన్నారు.కొందరు విధులకు గహీర్వజరవుతూ మాస్టర్ పడి కూడా బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.ఇకపై నిరంతర ప్రక్రియంగా సమయపాలనను నమోదు చేయడం జరుగుతుందని సిఎంబి స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాలో జిఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## గ్రామీణ యువకులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ లో ఉచిత శిక్షణ..

**వేములవాడ, జూన్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ రీసెర్చ్, అండ్ స్కిల్స్ సెక్రటరీ కమ్ సెక్రటరీ కమ్ ప్రిన్సిపాల్ వీ. దురై మురుగన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో గ్రామీణ యువకులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ లో 3 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సెక్రటరీ కమ్ ప్రిన్సిపాల్ వీ. దురై మురుగన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, అశోక్ లేలాండ్ లిమిటెడ్ మధ్య జాయింట్ వెంచర్ ఆధ్వర్యంలో ఒక ప్రొఫెషనల్ డ్రైవర్ లేదా ఓనర్ కమ్ డ్రైవర్ గా మారేందుకు సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. లిలైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ అభ్యర్థులకు సాధారణ ఎంపిక ప్రమాణాలులిప్రొఫెషనల్ డ్రైవర్ కావాలనే అభిరుచి ఉండి, 20 నుంచి 28 మధ్య వయస్సు ఉండాలి, 10వ తరగతిలో ఉత్తీర్ణత లేదా ఫెయిల్ అయిన ఫర్వాలేదని పేర్కొన్నారు. అభ్యర్థి ఎత్తు 160 సెం.మీ పైన సుమారు 5.25 అడుగులు ఉండాలని స్పష్టం చేశారు.హెవీ మోటార్ వెహికల్ శిక్షణ కోసం, ఒక సంవత్సరం లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ పూర్తి చేసి ఉండాలి. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు 10వ తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, కుటుంబ ఆదాయ ధృవీకరణ పత్రం, సొంత బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు, 6 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు. ఈ సువర్ణావకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 89854 31720 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహకారంతో దర్గాను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..



**-హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ .**

**జమ్మికుంట, జూన్ 18( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గా లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా ప్రణవ్ గంధాలను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాదులకు చాదర్ సమర్పించరు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బిజిగిరి షరీఫ్ దర్గాను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.ఈ ప్రదేశం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని, భక్తులు కులాలకు, మతాలకు, అతీతంగా ఇక్కడికి వృమొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఇక్కడ కోరుకున్న కోరికలు నెరవేరుతాయని నమ్మకం, విశ్వాసంతో ఇక్కడికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు దర్గా కమిటీ వారు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వుండాలని నియోజకవర్గంలోని ప్రజలంతా పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుని కోరుకున్నానని అన్నారు. ప్రణవ్ వెంట దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య,కొల్లూరు కిరణ్, సుంకరి రమేష్, సజ్జు, మోలుగురి సదయ్య, సతీష్ రెడ్డి, పుల్లూరి సదానందం, సంపత్,రాహుల్, నాగభూషణం,కొమరయ్య, రాజకుమార్, రాచపల్లి రమేష్, వెంకటరెడ్డి, రాందాస్, రాములు, మల్లేష్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల బస్సుల ఫిట్నెస్ ను తనిఖీ చేయాలి..



**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్.**

**జమ్మికుంట, జూన్ 18( మన వార్త ప్రతినిధి):**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సు లను ఫిట్నెస్ ను తనిఖీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణు కి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రైవేట్ పాఠశాలల మరియు డిగ్రీ కళాశాలలో బస్సులు రవాణా శాఖ నిబంధనలు పాటించడం లేదని బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిస్తూ బస్సు కిటికీలకి గ్రిల్స్ పెట్టకుండా బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, ప్రధాన చికిత్స కిట్ లేకుండా క్లీనర్లను ఉంచకుండా విద్యార్థులను తీసుకెళ్తున్నారని ఆరోపించారు. ఇలా నిర్లక్ష్యంగా వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం వుందని అన్నారు. వేంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలల డిగ్రీ కళాశాలల బస్సు లను ఫిట్నెస్ తనిఖీ చేయాలని, అలాగే డ్రైవర్ల లైసెన్స్ లను తనిఖీ చేయాలని దాదాపు 30 బస్సు లకు పైగా ఉంటాయని అందులో ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించి వాటి సీజ్ చేసి ఆయా ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రాపేల్లి రోహిత్, లంక దాసరి రాహుల్, అభిలాష తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**శంకరపట్నం,జూన్18(మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో ప్రతి ఐదు సంవత్సరాలకోసారి జరిగే ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలతో పురవీదుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యులు ,ముదిరాజ్ కుల సంఘం నాయకులు, తదిరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో జరుగుతున్న అవినీతిపై ఫోకస్ పెట్టిన సిసిఆర్ సంస్థ..



**వేములవాడ, జూన్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, వరంగల్ జోనల్ సెక్రెటరీ నెవురి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగులపై సిసిఆర్ సంస్థ ఆధ్వర్యంలో తేదీ 14/6/2024న రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. దీనిలో ప్రధానంగా ఆలయంలో పనిచేస్తున్న ఏఈవో గత పది సంవత్సరాలుగా బదిలీ లేకుండా విధులు నిర్వహించడం. తప్పుడు సర్టిఫికెట్స్ సృష్టించి ఏఈఓ గా పనిచేస్తున్నారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. విజిలెన్స్ కేసులు ఉన్నవారిని ఈ ఆలయంలో కొనసాగిస్తున్నారు. వారికి పదోన్నతి ఇచ్చుట ఇలా దేవాలయంలో అక్రమాలకు అడ్డాగా మారింది దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ వారికి సిసిఆర్ సంస్థ తరఫున ఆరోపణ చేసినాము ఆలయ ఉద్యోగుల పైన ఖచ్చితమైన విచారణ చేపట్టగలరని కోరుకుంటున్నాము.దేవాలయంలో ఇంచుమించుగా పాలు, గోదాములు, టెండర్ ప్రక్రియలకు సంబంధించిన అంశాల పైన రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించబడటం లేదు కావున ఆలయ ఉద్యోగుల పైన సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులు అయిన వారిని కఠినంగా శిక్షించగలరని సిసిఆర్ సంస్థ తరఫున కోరుకుంటున్నాము. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు లేకపోవడం గమనార్హం అని అన్నారు. ఇప్పటికైనా ఆలయ ఉద్యోగులపై తక్షణమే దేవదాయ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు నెవూరి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు, ఈసంపల్లి సంతోష్, కొక్కు గోపాలకృష్ణ, చౌటపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పై పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు ..




**జమ్మికుంట, జూన్ 18( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం హుజరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, తిప్పారపు సంపత్ సామల రాజిరెడ్డి దేశిని కోటి, తుమ్మేటి సమిరెడ్డి, మమ్మద్ బాబా లు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఆధారాలు లేని నిందలు వేస్తూ, పరుష పదజాలంతో సోషల్ మీడియా లో పోస్టులు చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ మంత్రి స్కామ్ ను లైవ్ లో ఆధారాలతో పట్టుకోవడంతో జీర్ణించుకోలేక ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మంత్రి నిష్పక్షపాతంగా పనిచేస్తే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ప్లైస్ స్కాం లో మంత్రి ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తున్నారు. వెంటనే సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కొలిపాక నిర్మల - శ్రీనివాస్,యాదగిరి నాయక్, వనిత - కుమార్,కుమారస్వామి, తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, జీవిత నరేష్, స్వప్న భాస్కర్, కిషన్, రమేష్, రమాదేవి, మంజుల కృష్ణ, ఉజ్మా ఇమ్రాన్, సృజన పూర్ణ చందర్, రాజకొమురమ్మ, తాళ్ళపెల్లి శ్రీనివాస్, లావణ్య నరసింహ రెడ్డి,ఉమాదేవి రమేష్, ఉమా మహేశ్వర్ లు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలి..



**జమ్మికుంట, జూన్ 18( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర జల శక్తి మరియు రైల్వే శాఖ సహాయ మంత్రి వీ సోమన్న జమ్మికుంట పట్టణం లోని కృషి విజ్ఞాన కేంద్రంకు మంగళవారం విచ్చేసిన సందర్భంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ లోని పలు అభివృద్ధి పనుల చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మంత్రి సోమన్న కు వినతి పత్రం అందజేశారు.మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అరటి పండ్లు పంపిణీ చేసిన వికలాంగుడు ఓదెల నరేష్

**వేములవాడ జూన్ 18 ( మన వార్త ప్రతినిధి )**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈరోజు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలో వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం లేని వాళ్లకు తనవంతుగా అరటి పండ్లు పంపిణీ చేశారు.ఓదెల నరేష్ నరేష్ తల్లిదండ్రులు వృద్ధులైనప్పటికీ ఈ వికలాంగుడు ఏలాంటి ఉద్యోగం లేకుండా ఇలాంటి ఆధారం లేకుండా తాను సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాడు ఈ వికలాంగుని ప్రభుత్వం మరియు దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గుర్తించాలని కోరుతున్నాడు. వికలాంగుడు డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు తాను ఒక నిరుపేద కుటుంబం కావడంతో రోజురోజుకు కష్టంగా ఉన్న తాను చిన్నచిన్న కూలి పని చేసుకుంటూ తనలాంటి వికలాంగుల మీద ప్రేమ అభిమానంతో తనకు తోచిన విధంగా పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్ 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ విజయం దక్కలేదని కన్నీరు మున్నీరు అవుతున్నాడు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తనని గుర్తించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాడు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**చందుర్తి ,జూన్ 18 ( మన వార్త ప్రతినిధి )**

చందుర్తి మండలంలో బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన లక్క పద్మను పరామర్శించారు. ఇటీవల మరణించిన మర్రిగడ్డ గ్రామానికి చెందిన భూమయ్య, ముత్తయ్య, రంజిత్, రామచంద్రారెడ్డి, సంకోజి బాలలింగం, వాసం లస్మవ్వ, చందుర్తి మండల కేంద్రానికి చెందిన బత్తుల ముత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి నాగన్నకుమార్ నాయకులు పులి సత్యం దారం రాము చంద్రం ఫోన్ చెట్టి తిరుపతి సంపునూరి బాలు కొట్టే ప్రభాకర్ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# పూజా హెగ్డే ఇంట్రెస్టింగ్ కామెంట్స్?



**మన వార్త** ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న పూజ హెగ్డే గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే ఒక లైలా కోసం అనే సినిమాతో తెలుగు తెరకు హీరోయిన్గా పరిచయమైన ఈ ముద్దుగుమ్మ. ఇక తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్గా ఎదిగింది అన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు అందరితో జోడి కట్టి అందరికీ పర్ఫెక్ట్ జోడి అనిపించుకుంది పూజ. అయితే ఒక వైపు సినిమాల్లో బిజీబిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలో తన హాట్ హాట్ ఫోటోలని పోస్ట్ చేస్తూ ఎప్పుడు ఇంటర్నెట్లో హాట్ టాపిక్ గా మారిపోయేది ఈ సొగసరి. ఇలా తన అందం అభయంతో ఎంతో మంది కుర్ర కారు మతి పోగొట్టింది ఈ హీరోయిన్. సౌత్ ఇండస్ట్రీలో అవకాశాలతో మాత్రమే సరి పెట్టుకోకుండా.. అటు బాలీవుడ్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంది ఇక అక్కడ కొన్ని అవకాశాలను అందుకుంది అన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకో బాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రం ఈ అమ్మడు కనెక్ట్ కాలేకపోయింది. దీంతో మళ్లీ టాలీవుడ్ లో అవకాశాల కోసం చూస్తోంది. కాగా ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ల హవా పెరిగిపోయిన నేపథ్యంలో.. సీనియర్ హీరోయిన్గా ముద్రపడిన పూజా హెగ్డే కు గతంతో పోల్చి చూస్తే కాస్త అవకాశాలు తగ్గాయి అని చెప్పాలి. ఇకపోతే ఇటీవల టాలీవుడ్ ఇండస్ట్రీ గురించి స్టార్ హీరోయిన్పూజ హెగ్డే చేసిన వ్యాఖ్యలు కాస్త హాట్ టాపిక్ గా మారిపోయాయి. ఒక ఐడెంటిటీని తీసుకువచ్చిన టాలీవుడ్ అంటే తనకు ఎంతగానో ప్రత్యేకం అంటూ పూజ హెగ్డే చెప్పుకొచ్చింది ఎన్ని భాషల్లో నటించిన తెలుగులో అవకాశం వస్తే ఎక్కువగా సంతోషిస్తాను అంటూ తెలిపింది.

# పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన వర్చువల్

## కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి సోమన్న

**జమ్మికుంట, జూన్18( మన వార్తా ప్రతినిధి )**

ప్రపంచంలో 5 వ స్థానము లో ఉన్న భారత దేశాన్ని రానున్న 5 ఏండ్లలో 2 వ స్థానంలో నిలిపే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నట్లు కేంద్ర జల్ శక్తి, రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన వర్చువల్ కార్యక్రమం కు కేంద్ర సహాయ మంత్రి సోమన్న ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి కెవికే శాస్త్రవేత్తలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర ఫౌండర్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించారు. అనంతరం హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేంద్ర సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ దేశ్ కి నేత మోదీ అన్నారు. అన్నదాతలకి తన ప్రణామాలు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి దేశంలో 9.26 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరెలా 17 విడత కిసాన్ సమ్మాన్ నిధి యోజన సంబందించిన 20 వేల కోట్ల రూపాయల డబ్బులు ప్రధాని వారణాసి నుండి విడుదల చేయడం చాలా సంతోష కరమైన విషయం అన్నారు. ఇది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రజల రైతులకే కాకుండా దేశ వ్యాప్తంగా రైతులకు లబ్ది చేకూరే విషయం అన్నారు. ఈ రోజు దేశంలోనే చరిత్రకమైన రోజు అన్నారు. ఈ డబ్బులు చిన్న సన్నకారు రైతులకు అన్ని రకాలుగా ఉపయోగపడుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీకెవికే అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు,జేపీ నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి పంపును ఏర్పాటుచేసిన కౌన్సిలర్ రాజకుమారి



**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 18 (మనవార్త ప్రతినిధి ప్రసాద్)**

ఎమ్మెల్యే కుణంనేని సాంబశివరావు ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి చోరువుతో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం నందు ప్రజల సౌకర్యార్థం ఎండాకాలం దృష్ట్యా కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో మంచి నీటి పంపును ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎన్నో కాలం నుండి మంచినీటికి ఇబ్బంది పడుతున్న గొల్లగూడెం ప్రజలకు రెండు లక్షల రూపాయలతో కొత్తబోర్ వేయించి మంచినీటి పంపులను కూడా ఏర్పాటు చేసినందుకు గొల్లగూడెం ప్రజలందరూ కూడా ఎమ్మెల్యే కి ,వార్డ్ కౌన్సిలర్ రాజకుమారికి ధన్యవాదాలు తెలియజేశారు .ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వార్డు పెద్దలు బత్తుల బాబు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి బాధ్యత నాదే

ప్రస్తుతం వెస్టిండీస్ యుఎస్ వేదికలుగా జరుగుతున్న టి20 వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా ఇక ప్రేక్షకుల అంచనాలు ఎన్నో టీమ్స్ విషయంలో తారుమారు అయ్యాయి అనే విషయం తెలిసిందే. ఎందుకంటే ఎప్పటిలాగానే ఐసీసీ టోర్నమెంట్లో టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన అద్భుతంగా రానిస్తాయని టైటిల్ పోరులో ముందు ఉంటాయని అందరూ అనుకుంటారు. కానీ ఈసారి టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన టీమ్స్ మాత్రం చెత్త ప్రదర్శన చేస్తూ చివరికి టోర్నీ నుంచి నిష్క్రమించాయి. కానీ ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగిన చిన్న టీమ్స్ మాత్రం అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలోనే మాజీ ఛాంపియన్గా కొనసాగుతున్న పాకిస్తాన్, శ్రీలంక, న్యూజిలాండ్ లాంటి అగ్రశ్రేణి టీమ్స్ సైతం కనీసం సూపర్ 8 లో కూడా అడుగు పెట్టలేకపోయాయి. కేవలం లీగ్ దశతోనే చివరికి టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నాయి అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయా జట్లు తీవ్ర స్థాయిల విమర్శలు ఎదుర్కొంటున్నాయ్. అయితే జట్టు వైఫల్యం అని కొంతమంది మాజీలు విమర్శలు చేస్తుంటే.. కేవలం కెప్టెన్ వైఫల్యం కారణంగానే ఇలా జరిగింది అంటూ మరి కొంతమంది తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే తమ జట్టు వైఫల్యాలపై ఆ జట్టు కెప్టెన్లు స్పందిస్తూ వివరణ ఇస్తూ ఉండడం కూడా చూస్తూ ఉన్నాం. అయితే పాకిస్తాన్ దారుణమైన ప్రదర్శనకు కేవలం జట్టు పూర్తి వైఫల్యం మాత్రమే కారణం అని కేవలం తాను ఒక్కడినే కారణం కాదు అంటూ పాక్ కెప్టెన్ బాబర్ అన్నాడు. ఇదే విషయంపై స్పందించిన శ్రీలంక కెప్టెన్ హస్సరంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

# ఇట్లు.. మీ సినిమా రిలీజ్‌కి రెడీ



**మన వార్త** ఇట్లు.. మీ సినిమా రిలీజ్‌కి రెడీలిటిల్ బేబీస్ క్రియేషన్స్ పతాకంపై నోరి నాగ ప్రసాద్ నిర్మాతగా, దర్శకుడు హరీష్ చావా రూపొందిస్తున్న చిత్రం 'ఇట్లు.. మీ సినిమా'. అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృష్ణ, మంజుల హీరో హీరోయిన్లుగా, ప్రదీప్, అమ్మ రమేష్ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. నలుగురు యువకులు తమకున్న ప్యాషన్‌తో సినిమా రంగానికి వచ్చి ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?, వాళ్ళు సినీ ఇండిస్టీలో సక్సెస్ అయ్యారా లేదా అనే కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 21న థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని మేకర్స్ సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు హరీష్ చావా మాట్లాడుతూ,' చిత్ర పరిశ్రమలోకి రావాలనుకుంటున్న వారు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారు అనేది మేం ఈ కథలో చూపించాం.ప్రేక్షకులందరికీ తప్పకుండా నచ్చుతుంది' అని అన్నారు. 'మా మూవీకి శ్రీనివాస్, రామారావు అని ఇద్దరు మిత్రులు మాకెంతో సపోర్ట్ చేశారు. ఈ మూవీతో ఒక మంచి ప్రయత్నం చేశాం. చిత్ర పరిశ్రమలో కొత్త వాళ్లు పడే ఇబ్బందులను ఆసక్తికరంగా ప్రేక్షకులకు నచ్చేలా చూపించాం. అన్ని ఎమోషన్స్ కలిపిన చిత్రమిది' అని నిర్మాత నోరి నాగ ప్రసాద్ చెప్పారు. హీరోయిన్ వెన్నెల మాట్లాడుతూ, 'ఒక మంచి మూవీలో భాగమవడం సంతోషంగా ఉంది' అని అన్నారు. 'ఈ సినిమాలో కొత్త నటీనటులు అని మాత్రమే చూడకండి. కేవలం కంటెంట్ చూసి మా మూవీ చూసేందుకు రమ్మని కోరుతున్నా' అని హీరో అభిరామ్ చెప్పారు.

# మహారాజకి రెస్పాన్స్ సూపర్



మహారాజకి రెస్పాన్స్ సూపర్విజయ్ సేతుపతి నటించిన లేటెస్ట్ సినిమా 'మహారాజ'. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో మ్యాసివ్‌గా రిలీజ్ చేసింది. విజయ్ సేతుపతి 50వ సినిమాగా ఈనెల 14న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థ్యాంక్యూ మీట్‌ని నిర్వహించింది. హీరో విజరు సేతుపతి మాట్లాడుతూ, "మహారాజ'కి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమా గురించి అందరూ గొప్ప మాట్లాడటం వింటుంటే చాలా ఆనందంగా, ఎమోషనల్‌గా ఉంది. మా సినిమాని ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు. 'తెలుగు ఆడియన్స్ అందరికీ థ్యాంక్స్. కథ, స్క్రీన్ ప్లే, పెర్ఫార్మెన్స్ గురించి ప్రేక్షకులు ప్రత్యేకంగా మాట్లాడటం చాలా సంతోషాన్ని ఇచ్చింది' అని డైరెక్టర్ నితిలన్ సామినాథన్ అన్నారు. డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ,'కలెక్షన్స్‌తో తెలుగు ప్రేక్షకులు విజరు సేతుపతికి బ్రహ్మరథం పట్టారు. మొదటి రోజు నుంచే స్క్రీన్ పెంచుతూనే ఉన్నాం. రిపీట్ ఆడియన్స్ వస్తున్నారు. ఈ ఏడాదిలో 'హనుమాన్' తర్వాత ఇంతపెద్ద హిట్ ఈ సినిమానే అని నమ్ముతున్నాను' అని తెలిపారు.

# బాబర్ మాత్రం రికార్డు సృష్టించాడు?



పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎప్పుడు అభిమానులు అంచనాలను తారుమారు చేస్తూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే తప్పకుండా గెలిచి తీరుతుంది అనుకుంటున్న మ్యాచ్లో చివరికి ఓడిపోయి అందరిని ఆశ్చర్యంలో ముంచేస్తుంది. అదే సమయంలో ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ గెలవడం అసాధ్యం అని అనుకునే సమయాల్లో మాత్రం అటు తప్పకుండా విజయం సాధించి తిరుగులేని టీం అన్న విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా చేస్తుంది. అందుకే పాకిస్తాన్ జట్టుపై ఒక అంచనాకు రాలేకపోతు ఉంటారు విశ్లేషకులు సైతం. అయితే గత కొంతకాలం నుంచి మాత్రం వరల్డ్ కప్లలో బాగా రాణించడంలో విఫలమవుతూనే ఉంది భారీ అంచనాల మధ్య బరిలోకి దిగుతూ చివరికి నిరాశ పరుస్తుంది. ఈ క్రమంలోనే గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోనీలు దశతోనే ప్రపంచ కప్‌నుంచి తప్పుకున్న పాకిస్తాన్ ఇక ఇప్పుడు వెస్టిండీస్ యూఎస్ వేదికగా జరుగుతున్న టి20 లో కూడా ఇలాగే నిరాశపరిచింది. కనీసం సూపర్ 8 కి కూడా అర్హత సాధించలేక టోర్నీ నుంచి నిష్క్రమించింది అని చెప్పాలి. అయితే పాకిస్తాన్ జట్టుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి కాగా పాకిస్తాన్ జట్టు చెత్త ప్రదర్శన చేసినప్పటికీ అటు ఆ జట్టు కెప్టెన్ బాబర్ మాత్రం రికార్డులు కొల్లగొడుతూనే ఉన్నాడు. టి20 వరల్డ్ కప్ మ్యాచ్లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్ గా బాబా నిలిచాడు. 17 ఇన్నింగ్స్ లో బాబర్ 549 పరుగులు చేశాడు. ఆ తర్వాత స్థానంలో ధోని 529, విలియంసన్ 527, జయవర్దనే 360 పరుగులతో తర్వాత స్థానంలో ఉన్నారు. అయితే గతంలో వన్డే వరల్డ్ కప్ లో జట్టు విఫలమైన సమయంలో కెప్టెన్సీ నుంచి తప్పుకున్న బాబర్.. ఇక ఇప్పుడు టి20 వరల్డ్ కప్ లో కూడా టీం ఇదే చేయడంతో.. మళ్ళీ కెప్టెన్సీ నుంచి తప్పుకోపోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి.

# సూపర్–8లో భారత్ వ్యూహం ఇదే



టీ20 ప్రపంచకప్ 2024 సూపర్–8కు భారత్ చేరుకున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు యూఎస్‌ఏలోని డ్రాప్–ఇన్ పిచ్‌లపై మ్యాచ్‌లను ఆడిన టీమిండియా..ఇక నుంచి బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే విండీస్‌లో ఆడనుంది. విండీస్ పిచ్‌లు బ్యాటర్లకు మాత్రమే కాదు స్పిన్నర్లకూ మంచి సహకారం అందిస్తాయి. ఇదే విషయాన్ని భారత స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ అంగీకరించారు. మిడిల్, డెత్ ఓవర్లలో స్పిన్ ఎటాక్‌తో ప్రత్యర్థులను కట్టడి చేస్తాం అని వారు వెల్లడించారు. సూపర్–8కు ముందు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో రవీంద్ర జడేజా మాట్లాడుతూ.. 'విండీస్‌లో పిచ్‌లు చాలా నెమ్మదిగా, మందకొడిగా ఉంటాయి. మ్యాచ్‌లు అన్ని ఉదయం కావడంతో స్పిన్నర్లకు అక్కడ మంచి సహకారం లభిస్తుంది. భారత్‌లో మాదిరిగానే విండీస్ పిచ్‌లు స్పిన్ ఫ్రెండ్లీ. మిడిల్ ఓవర్లలో స్పిన్‌ను ఎదుర్కోవడం చాలా కష్టం. స్పిన్నర్లతో డెత్ ఓవర్లలోనూ బౌలింగ్ చేయించే అవకాశం లేకపోలేదు' అని తెలిపాడు. భారత్ నలుగురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. కుల్దీప్ యాదవ్ మాట్లాడుతూ.. 'విండీస్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉంటాయి. భారత్ తుది జట్టులో తప్పకుండా నలుగురు స్పిన్నర్లు ఉంటారనుకుంటున్నా. టీ20 ఫార్మాట్‌లో బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ చాలా కీలకం. ఏమాత్రం గతి తప్పినా.. బ్యాటర్లు షాట్స్ ఆడేస్తారు. గతేడాది విండీస్‌తో టీ20 సిరీస్ ఆడిన అనుభవం నాకు కలిసొస్తుంది. అప్పటికీ, ఇప్పటికీ పిచ్‌ల్లో పెద్దగా తేడా లేదని అనుకుంటున్నా' అని చెప్పాడు. గ్రూప్ దశలో ఆడని కుల్దీప్.. సూపర్–8లో ఆడే అవకాశాలు ఉన్నాయి. జూన్ 20న అఫ్ఘాన్‌తో భారత్ తలపడనుంది.